మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com








ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 105 | 11 బుధవారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం





# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

**న్యూఢిల్లీ,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది.

మిగతా 2 లో

# హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

## - శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

**హైదరాబాద్,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.





# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ఏకంగా రూ. 8.8 లక్షల కోట్లతో ఆరు భారీ ప్రాజెక్టులు
- జల్ జీవన్ మిషన్ పొడింపునకు మరో రూ.8.7 లక్షల కోట్ల
- అంతర్జాతీయ విమానాశ్రయంగా మధురై ఎయిర్‌పోర్టు
- రూ.2,205 కోట్లతో సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ ఫోర్‌లేన్ రోడ్డు
- రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా -తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి- రూ.3,631 కోట్లతో జెవార్ మానాశ్రయం -ఫరీదాబాద్ మధ్య 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు- కేంద్ర కేబినేట్ వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**


ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ఏకంగా రూ. 8.8 లక్షల కోట్ల విలువైన ఆరు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇక జల్ జీవన్ మిషన్ పొడింపు కోసం మరో రూ.8.7 లక్షల కోట్లను కేటాయించింది.

మిగతా 2 లో

## ఇరాన్ యుద్ధ ప్రభావంతో

# ధరల మోత

- గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన
- ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండు కుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు.

మిగతా 2 లో

## 13న పిఎం కిసాన్

# నిధులు విడుల

- అసోం వేదికగా

ప్రధాని పంపిణీ



**న్యూఢిల్లీ,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**

దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

మిగతా 2 లో

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

- ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు.మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు.

మిగతా 2 లో



## బెంగాల్లో ప్రశాంతంగా

# ఎన్నికల నిర్వహణ

- ఇసి ఆదేశాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి
- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగించ చేలేదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్




మిగతా 2 లో

**కోల్‌కతా,మార్చి10నేషనలిస్ట్ వాయిస్**

ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు.

# బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు.

## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

మిలియన్ మార్చ్ యాది సందర్భంగా చలో గన్ పార్క్

హైదరాబాద్ విజయవంతం

ఖమ్మం నుండి బయలుదేరిన 100 మంది తెలంగాణ

ఉద్యమకారుల ఫోరం నాయకులు

ఖమ్మం బ్యూరోనేషనలిస్ట్ వాయిస్‌మార్చి 10

ఖమ్మం : ఆంధ్ర పాలకులను గడగడ వనికించిన మిలియన్ మార్చ్ దినం యాది సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో 33 జిల్లాల నుండి తెలంగాణ ఉద్యమకారులు చలో హైదరాబాద్ లో భాగంగా గన్ పార్క్ దగ్గరకు బయలుదేరి వెళ్లారు . అక్కడ తెలంగాణ ఉద్యమకారులు అందరూ మరొకసారి సమావేశం అయ్యి అమరవీరులకు నివాళు లర్పించారు . తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఏర్పాటు లో ఉద్యమకారులు అందరూ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నభూతో న భవిష్యత్తు అనే దిశలో ప్రాణాలకు తెగించి, లాఠీ దెబ్బలు తిని ,జైలు పాలై సర్వశీ కోల్పోయారు . వివిధ రాజకీయ పార్టీలు , సంఘాలు తెలంగాణ నే ఏజెండాగా పనిచేస్తూ మద్దతు తెలుపుతూ సహకరించారు . ఆనాడు ఉద్యమంలో ఉమ్మడి జిల్లాల నుండి దాదాపు మిలియన్ ప్రజలు హాజరవడం అత్యంత ప్రధానమైనది . చరిత్రలో మిలియన్ మార్చ్ , సాగరహారం ఈ రెండు సంఘటనలు మహోన్నతమైనవి అని గుర్తు తెచ్చుకోవడం జరిగింది . మార్చి 15న జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో నిపుణు లతో ఒక కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారునికి ప్రశంసా పత్రాలు అందించి 6 గ్యారంటీల స్కీం లో ఉన్న ఆరో గ్యారంటీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయిన 250 గజాల ఇంటి స్థలం , ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు , 25,000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు . అలా జరగని పక్షంలో తెలంగాణ ఉద్యమకారులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా , ఏ సంఘాలో ఉన్న అందరూ ఒక గూటి కిందకి వచ్చి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు . రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సరే తమ హక్కులను సాధించుకోవడం జరుగుతుందని తెలిపారు . డా.కే.వి. కృష్ణారావు రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్రం , పసుపులేటి నాసరయ్య ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ , నెలవెల్లి వెంకటేశ్వరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ , బి.వి. గ్లోరి , అమీన్ పాషా,గాలి రాము గౌడ్ , ఇనుప శ్రీను , ఉటుకురి అశీకాలు , సైదులు , వెంకట్ , లశీజపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.





మొదటిపేజీ తరువాయి

## న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

న్యూఢిల్లీ,మార్చి10నేషనలిస్ట్ వాయిస్:

8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అధ్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహ రించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉపసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ భూమ్మీద ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

(మొదటిపేజీ తరువాయి)

# యువ క్రికెటర్లకు ప్రేరణ

అమరావతి,మార్చి10నేషనలిస్ట్ వాయిస్

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరల మోత

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్తి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

మొదటిపేజీ తరువాయి

# 13న పిఎం కిసాన్ నిధులు విడుల

పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం-కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

(మొదటిపేజీ తరువాయి)

## ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రాజెక్టులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం కావడంతో, నాణ్యత, ప్రజా భద్రత దఅష్ట్యా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) డిజైన్స్ ప్రకారం పోలవరం పనులు జరుగుతున్నాయని, అంతర్జాతీయ నిపుణుల ప్యానల్ సూచనలు పాటిస్తూ నిర్మాణం కొనసాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రతిరోజూ డిజైన్ల ప్రకారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తోందని, పనుల పురోగతిని కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ మొత్తం 1372 మీటర్లకు గానూ ఇప్పటికే 1300 మీటర్లు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచే వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని, ఈ ఏడాది జూన్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల విషయమై 2016లో చంద్రబాబు ప్రభుత్వం రూ.700 కోట్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రెండు దఫాలుగా రూ.1900 కోట్లు అందించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై వస్తున్న సూచనలు, సలహాలు, విమర్శలను ప్రభుత్వం స్వాగతిస్తుందని మంత్రి చెప్పారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

మధురై ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక సంత్రాగచ్చి-ఖరగ్‌పూర్ మధ్య రూ.2,905 కోట్లతో నాలుగు లైన్ల రహదారి, రూ.3,839 కోట్లతో బద్నావర్-థాండియా-తిమర్వానీ మధ్య 5 లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.3,631 కోట్లతో జెవార్ విమానాశ్రయం-ఫరీదాబాద్ సెక్షన్‌ను కలిపే 6 లైన్ల ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే కాకుండా, సామాన్యుల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచనున్నాయి. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడిస్తూ, ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కరణలు భవిష్యత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీలో అత్యంత కీలకమైన నిర్ణయం 'జల జీవన్ మిషన్ 2.0' ప్రారంభం. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 8.7 లక్షల కోట్లను కేటాయించింది. 2019లో ప్రారంభమైన మొదటి దశలో ఇప్పటికే 81 శాతం గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఇప్పుడు రెండో దశ ద్వారా మిగిలిన ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కాకుండా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారించనున్నారు. అదనంగా లక్షల కోట్ల రూపాయల కేంద్ర సాయాన్ని పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులోని ఆధ్యాత్మిక, చారిత్రక నగరమైన మధురైకి కేంద్రం అంతర్జాతీయ స్థాయి గుర్తింపునిచ్చింది. మధురై విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం దక్షిణ తమిళనాడు అభివృద్ధికి సరికొత్త రెక్కలు తొడిగింది. దీనివల్ల మీనాక్షి అమ్మన్ ఆలయం, రామేశ్వరం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. అంతేకాకుండా, మధురై చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక, విద్యా , వైద్య హబ్‌లకు అంతర్జాతీయ స్థాయి అనుసంధానం లభించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ÷శివ్యాప్తంగా రైళ్ల రద్దీని తగ్గించి, రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు రూ. 4,474 కోట్ల వ్యయంతో రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని సాయింతియా-పాకూర్ , సంత్రాగచి-ఖరగ్‌పూర్ విభాగాల్లో నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ అదనపు లైన్ల వల్ల కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, బొగ్గు , ఇతర సరుకు రవాణా కూడా వేగవంతం కానుంది. ఇది భారతీయ రైల్వేల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంలో ఒక మైలురాయిగా నిలవనుంది. రవాణా రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఫోర్ లేన్ కారిడార్ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎన్‌హెచ్-752డి పరిధిలో బద్నావర్ నుండి తిమర్వానీ వరకు 80 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఈ రహదారి ఉజ్జయిని నగరాన్ని ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేతో నేరుగా అనుసంధానిస్తుంది. దీనితో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని జేవార్ విమానాశ్రయాన్ని ఫరీదాబాద్‌తో కలిపే ఎలివేటెడ్ రోడ్డు ప్రాజెక్టును కూడా ఆమోదించారు. ఈ నిర్ణయాలన్నీ కలిపి దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తాయని అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఏ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు.

# పార్టీలకతీతంగా హుజురాబాద్ ను అభివృద్ధి చేసుకోవాలి

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**మున్సిపల్ చైర్ పర్సన్ పదవి బాధ్యతల స్వీకరణ**

**హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, వొడితల ప్రణవ్**

**హుజరాబాద్ మార్చి 10 నేషనలిస్ట్ వాయిస్**

హుజురాబాద్ పట్టణాన్ని పార్టీల కచ్చితంగా ఐక్యమత్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మంగళవారం హుజరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ముందుగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మాజీ రాజ్యసభ సభ్యులు రాజేశ్వర్ రావు, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో మున్సిపల్ చైర్పర్సన్ గా రొంటాల సువాసిని పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. హుజరాబాద్ అభివృద్ధి కోసం మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి తనను ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించినట్లు తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామాలు పట్టణాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను రూపొందించిందన్నారు. హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కోసం 300 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు అందించినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా హుజురాబాద్ ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నర్సరీలను మరింత అభివృద్ధి చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించి హుజురాబాద్ ను హరితవనంగా మార్చాలన్నారు. ఢిల్లీ లాంటి మహానగరంలో వాయు కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాంటి పరిస్థితులు మన రాష్ట్రంలో రాకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పట్టణంలో ఎటు చూసినా పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తుందని, ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. సెల్ఫోన్ కు సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వాహనాలు నడిపేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి అందరూ సహకరించాలన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రాష్ట్ర







ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తున్నదన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఎదిగే విధంగా ప్రత్యేక రుణాలను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం కౌన్సిలర్లను మంత్రి ఘనంగా సన్మానించారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. వ్యక్తిగత స్వార్థ రాజకీయాల కోసం అభివృద్ధిని కుంటూ పడేసుకోవద్దని, ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, ఆర్డీవో రమేష్ బాబు, ఏసీపీ మాధవి, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ సయ్యద్, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి గౌతమ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మార్లవాయి గ్రామ వాసి కొడప సోనేరావు మృతి

**కుటుంబ సభ్యులను పరామర్శించిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క**

**జన్నారం 10 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

జైనూర్ మండలం మార్లవాయి గ్రామానికి చెందిన కొడప సోనేరావు ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం ఆయన అంత్యక్రియలు పూర్తైన అనంతరం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోనేరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. సోనేరావు గ్రామ అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేసిన మంచి వ్యక్తి అని ఆమె గుర్తు చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.సుగుణక్క వెంట మార్ల వాయి సర్పంచ్ ప్రతిభ వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముఖిద్,నాయకులు కొట్నాక దవులత్ రావు, దత్తు, శ్రీధర్ తదితరులు ఉన్నారు.







# బుగ్గపాడు ఇళ్ల స్థలాల కేసు -- హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన మద్దిశెట్టి సామేలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 10**




ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఇళ్ల స్థలాల వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా తనతో పాటు మరికొందరిని అక్రమంగా కేసులో ఇరికించారని పేర్కొంటూ మద్దిశెట్టి సామేలు గౌరవ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ను విచారించిన గౌరవ హైకోర్టు, సంబంధిత అధికారులను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.మద్దిశెట్టి

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విషయంపై ఎమ్మెల్యే పాయం కు వినతిపత్రం...

**-- పెండింగ్ లో ఉన్న నా3 టు నా1 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల బిల్లులు విడుదల చేపించాలని ఎమ్మెల్యే పాయంని కోరడం జరిగింది.**

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 10, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి అశ్వాపురం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నా3 టు నా1 పెండింగ్ బిల్లుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్లపల్లి నరేష్ కుమార్, యువజన నాయకులు జిమ్మ జంపయ్య...ఈ సందర్భంగా నాయకులు సమస్యను వివరిస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మొదటి విడతలో అశ్వాపురం మండలానికి 817 ఇండ్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం అందజేయగా అందులో భాగంగా నా3 టు నా1 మండలంలోని 46 మంది లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం అవ్వగా పలుమార్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా విడతలవారీగా 36 మంది లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరిగింది, మిగిలిన 10 మంది ఇండ్ల లబ్ధిదారులకు పెండింగ్లో ఉండడం వల్ల నేడు క్యాంప్ కార్యాలయంలో 10 మంది బిల్లులు చెల్లించే విధంగా ఎమ్మెల్యే తో మాట్లాడడం జరిగింది. ఎమ్మెల్యే పాయం స్పందించి ఆల్రెడీ ఇట్టి విషయంపై హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో, హౌసింగ్ ఎండి గౌతమ్ తో మరియు సంబంధిత అధికారులతో మాట్లాడానని త్వరలోనే వారికి కూడా బిల్లు చెల్లింపులు జరుగుతాయని ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు.



# 317 ఈ జిఓ ద్వారా పంచాయతీ కార్యదర్శులు సొంత జిల్లాలకు

**నెక్కొండ 10 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

గత ప్రభుత్వం 317 జిఓ ద్వారా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇతర జిల్లాల నుండి మరో జిల్లాలకు గ్రామ పంచాయతీ కార్యదర్శులను బదిలీపై పంపించారు. దీంతో ఆ కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయమును కార్యదర్శుల యూనియన్ రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేయడంతో 317 ఈ జీవో ను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ జిఓ ద్వారా సొంత జిల్లాలకు రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో ఇతర జిల్లాల నుండి వచ్చిన వారు సొంత జిల్లాలకు వెళ్లిపోయారు. అయితే వరంగల్ ఉమ్మడి జిల్లాలో 30 నుంచి 40 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు వెళ్లలేకపోయారు. నిబంధన మేరకు వారు పనిచేస్తున్న గ్రామ పంచాయతీలు గ్రేడ్ లో లేకపోవడం వల్ల నాలుగు సంవత్సరాలు తీవ్రమైన ఇబ్బంది ఎదుర్కొన్నారు. చివరికి వారందరూ సొంత జిల్లాలకు వెళ్లిపోయారు. అందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి రెడ్లవాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు, వెంకటాపురం కార్యదర్శి శిరీష లు వారి సొంత జిల్లా కరీంనగర్ కు, అలాగే ముదిగొండ గ్రామ కార్యదర్శి షరీఫ్ నిర్మల్ జిల్లాకు వెళ్లిపోయారు. ఇది ఇలా ఉండగా రెడ్లవాడ గ్రామానికి అజ్మీర్ మంగ్య నాయక్ తండా పంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ ను, వెంకటాపురం గ్రామానికి బొల్లికొండ పంచాయతీ కార్యదర్శి పెంటయ్య ను ముదిగొండ గ్రామపంచాయతీ కీ హరిచంద్ తండా పంచాయతీ కార్యదర్శి స్వామీ లను ఇన్చార్జిల్ గా నియమించినట్లు ఎంపీడీవో యాసం లావణ్య, కార్యాలయం అధికారి దయాకర్ లు తెలిపారు.

# ఎప్పుడూ ఇంకెప్పుడు సింగరేణిలో మెడికల్ బోర్డు.నిర్వహించేది...

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 10, పినపాక ప్రతినిధి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు డివిజన్ లో ఎప్పుడూ, ఇంకెప్పుడూ సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించేది..ఎప్పుడు అంటూ ఎదురుచూస్తున్న మెడికల్ బోర్డు బాధితులు... ఉద్యోగం లేక మెడికల్ బోర్డు రాక జీతాలు లేక కుటుంబం మొత్తం పస్తుల పాలు.. చివరకు అడ్డా కూలీలుగా ఉద్యోగులు....అరే ఇదేం పాపం రా బై ))) రెండు సంవత్సరాల నుండి అదిగో ఇదిగో అదిగదిగో అంటూ బలరాం సారు పాయే..! ఇక కొత్త ఎండి సారు వచ్చే !! ఇక ఈ కొత్త సారైనా.. మా ఘోషను కనికరించేనా ....అంటూ అదిగో అల్లదిగో అంటూ కొత్త సారు తీసుకునే నిర్ణయం పైనే మా ఆకలి కేకల ఘోష తీరేన అంటూ గుసగుసలు గుసగుసలు వినిపిస్తున్నాయి..యూనియన్ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి రెండు సంవత్సరాల నుండి చెప్పులన్నీ అరిగిపోయే...మా బాధలు వినే నాయకుడే లేడాయే ఉద్యోగంలో ఉన్నప్పుడు...యూనియన్ చందాల కోసం..వంగి వంగి దండాలు పెట్టిన బుడ్డ డెలిగేట్లంతా..ఇప్పుడు చూసి చూడనట్టు తెలియనట్లు మాటలే కరువాయే...! ఏమి చేద్దాం... కొత్త వీ ఐ సార్.. అయినా మా బాధలు.. పట్టించుకోక పోడా అంటూ !! గులుక్కుంటూ...ఇంటికి చేరుకుంటే చేతికి అందిన కొడుకు మాకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయి అంటూ గులుగుడే.. గులుగుడు..ఏం చేద్దాం రా కొడకా ! మొన్నటిదాకా గులాబీల రాజ్యం !! ఇప్పుడేమో కాంగ్రెసుల రాజ్యం [illegible] చేద్దాం చూద్దామంటున్నారు చూడక తప్పదు కదా చస్తామా... కుర్రి రాజేశ్వరరావు.. సామాజిక సంఘ సంస్కర్త... దళిత ఉద్యమ నేత.

# మధురానగర్ లో విద్యుత్ వైర్ల చోరీతో మంచినీటికి కటకట

**నెలలో రెండు మూడు సార్లు చోరీకి గురవుతున్న కరెంట్ వైర్లు.**

**శంషాబాద్. మార్చు 10. నేషనలిస్ట్ వాయిస్**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ మధుర నగర్ లో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వైర్లు తరచుగా చోరీకి గురవుతుండడం తో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మధురానగర్ కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నుండి కాలనీవాసులకు మంచినీరు సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లు తరచుగా చోరీకి గురవుతున్నాయి. వాటర్ వర్క్స్ అధికారులు విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని పోలీసులకు ఫిర్యాదులు చేయకపోవడంతో బస్తీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలలో రెండుసార్లు విద్యుత్ వైర్లు చోరీకి గురవుతున్న సంఘటనలతో స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ముఖ్యంగా వేసవి కాలం కావడంతో మంచినీటి సరఫరా లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ వైర్లు చూరి అయిన ప్రతిసారి రెండు మూడు రోజులు నీటి సరఫరా నిలిచిపోతున్నది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వైర్లను దొంగలిస్తున్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన రాయల నాగేశ్వరరావు. పాటి బండ్ల యుగంధర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 10**

హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో కాంగ్రెస్ పార్టీ తరుపున రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు పాటిబండ్ల యుగేంధర్ పాల్గొన్నారు..



# సంపాదకీయం

## యువ క్రికెటర్లకు ప్రేరణ

తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷–÷–గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తాము క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముకగా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్ధ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డుల పరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ధీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తాదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్–8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

# పినపాక ఇందిరా క్రాంతి, (వెలుగు) పథకంలో ఆ అధికారినీ రూటే వేరు..!

**తన తోటి సిబ్బంది, మహిళా సమైక్యాలతో నిత్యం గొడవలే..!!**

**ఈ అధికారిని మాకొద్దు అంటున్న డ్వాక్రా మహిళా సంఘాలు...**

**అమే విధులు నిర్వహించిన ప్రతి చోట ఇంతేనంటా....**

**ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపే లేదు...**

**చచ్చి బ్రతుకుతున్న డ్వాక్రా సంఘాల ఉద్యోగులు..**

**రుణాల మంజూరులో జాప్యం చేస్తున్న అధికారిని...**

**తన కింద పని చేస్తున్న ఉద్యోగులను, డ్వాక్రా సంఘాల సమాఖ్యలను వేధిస్తూ.. నోటికి వచ్చిన తిట్లు.**

**కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్న పినపాక డ్వాక్రా మహిళా సంఘాలు..**

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి 10, పినపాక ప్రతినిధి**

పినపాకలో ఇందిరా క్రాంతి (వెలుగు) పథకంలో అధికారి వ్యవహారశైలి వివాదాస్పదంగా మారింది... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో ఇందిరా క్రాంతి పథకం (వెలుగు)లో ఒక అధికారిణి వ్యవహారశైలి తీవ్ర వివాదాస్పదంగా మారినట్లు డ్వాక్రా మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మండలంలోని అనేక డ్వాక్రా సంఘాల సభ్యులు ఆ అధికారిణి తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనతో పాటు పనిచేస్తున్న సిబ్బందితో మరియు మహిళా సమైక్యాల ప్రతినిధులతో ఆమె తరచూ ఘర్షణలకు దిగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న విషయానికే ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని ఉద్యోగులు చెబుతున్నారు. డ్వాక్రా సంఘాల సమాఖ్యలైన వివో (ఖా)లతో కూడా ఆమె తరచూ తగాదాలు పడుతున్నారని మహిళలు అంటున్నారు. సమావేశాల్లో మహిళలతో గౌరవంగా మాట్లాడకుండా నోటికి వచ్చినట్లు తిట్లు కూడా మాట్లాడుతున్నారని వారు




ఆరోపిస్తున్నారు. దీంతో అనేక మంది మహిళా సంఘాల సభ్యులు మానసికంగా బాధపడుతున్నట్లు చెబుతున్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు సంబంధించిన రుణాల మంజూరులో కూడా అనవసర జాప్యం జరుగుతోందని సంఘాల సభ్యులు పేర్కొంటున్నారు. రుణాలు ఆలస్యం కావడం వల్ల సంఘాల పనులు నిలిచిపోతున్నాయని వారు అంటున్నారు. ఈ పరిస్థితుల వల్ల డ్వాక్రా సంఘాల ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. విధులు నిర్వహించడంలో ఒత్తిడి ఎక్కువగా ఉండడంతో వారు "చచ్చి బ్రతుకుతున్న పరిస్థితి"లో ఉన్నామని వాపోతున్నారు. ఆ అధికారిణి పనిచేసిన ప్రతి చోట కూడా ఇదే విధమైన సమస్యలు ఎదురయ్యాయని మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారు. అందువల్ల ఇలాంటి అధికారిని తమ మండలంలో కొనసాగించకూడదని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యేకు మరియు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని మహిళా సంఘాలు నిర్ణయించుకున్నాయి. మండలంలోని డ్వాక్రా మహిళా సంఘాలు కలిసి కలెక్టర్‌కు సమగ్ర ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. అలాగే తమపై జరుగుతున్న వేధింపులను ఆపాలని, రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## శిక్షణ తరగతులు నిర్వహించిన టీజీఎస్ ఆర్టీసీ ఖమ్మం డిపో

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 10**

ఖమ్మం: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఖమ్మం డిపోలో అవుట్ సోర్సింగ్ డ్రైవర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా డ్రైవర్లకు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించే విధానం, ట్రాఫిక్ నిబంధనలు పాటించే అవసరం, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని అవగాహన కల్పించారు. అలాగే డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ప్రయాణికులు కోరిన చోట ఎక్కించుకోవడం, దింపడం ద్వారా సంస్థకు మంచి పేరు తీసుకురావాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ గౌతమి, డిపో ఎంఎఫ్ ప్రవీణ్, డి ఐ అంజయ్య, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు స్లాబు దశ (రూఫ్ లెవెల్) నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన లకావత్ సైదులు నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 10**

ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం నిర్మాణం పనులు దాదాపుగా చివరి దశకు వచ్చింది. ఈ పథకంలో భాగంగా 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కు చెందిన లబ్ధిదారులు శ్యామిలేటి అరుణ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం స్లాబు దశకు చేరింది. ఆర్ జీ పి పీ ఆర్ ఎస్ జిల్లా చైర్మన్,డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ స్లాబు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు వివిధ దశలో ఉన్న నిర్మాణం పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. ఏ దశ అయితే పూర్తి నిర్మాణం అయితే లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతుందని పేర్కొన్నారు. వచ్చే ఏప్రిల్ మాసంలో రెండో దశ ప్రారంభమవుతుందని, అర్హులు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని, రానివారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇల్లు పథకం నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. పేదవాడి సొంతంటి కల కేవలం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళ అధ్యక్షురాలు కొత్తపల్లి పుష్ప, కోట మహేష్, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.






## చండూరు లో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలినీ ఆర్టీవో కి వినతిపత్రం -ఏఐజెపి

**నేషనలిస్ట్ వాయిస్-చండూరు మండలం మార్చి 10**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ గా ఏర్పడక ముందు మేజర్ గ్రామపంచాయితీ గా ఉన్న పట్టణం,నిత్యవసర,వ్యాపార పరంగా మండలంలోని ఇతర గ్రామాల ప్రజలు ఇక్కడికి వస్తూ ఉంటారు. కానీ గ్యాస్ విషయంలో ఎక్కడ వినియోగదారులు జిల్లా కేంద్రానికి ఇతర మండలానీ ఆశ్రయించడం జరుగుతుంది. రెవెన్యూ డివిజన్ ఏర్పడిన తర్వాత కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది అనడంలో ఇదే సాక్ష్యం అని చెప్పవచ్చు. ఇక్కడ గ్యాస్ ఏజెన్సీ లేకపోవడం విచారకరం అని విలేకర్ల సమావేశం ఆల్ ఇండియా జనతా పరివార్ పార్టీ జిల్లా ఇంచార్జ్ మహ్మద్ రఫీ అన్నారు. 50-60 వేల జనాభా ఉన్న చండూరు మండలం లో ప్రతి ఇంట్లో పొద్దునే వంట చేయాలన్న గ్యాస్ తప్పనిసరి కావలసిందే,అలాంటి గ్యాస్ ను సప్లై చేయడానికి ప్రభుత్వ అనుమతి కల్గిన గ్యాస్ ఏజెన్సీ అవసరం మరి చండూర్ లో ఎలాంటి గ్యాస్ ఏజెన్సీ లేకపోవడం తో చుట్టూ ప్రక్కల మండలాలు జిల్లా కేంద్రం నుండి గ్యాస్ సప్లై అవుతుంది,దూర ప్రాంతం నుండి గ్యాస్ సప్లై వల్ల అదనంగా ట్రాన్స్పోర్ట్ పెరిగి వినియోగదారుడు అదనంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి,అలాగే సప్లై లో కూడా ఆలస్యం అవుతుండడం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,చండూర్ లో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు కోసం మంగళవారం చండూర్ ఆర్ డి ఓ నీ కలిసి సమస్యను త్వరలో పరిష్కారం చేయమని వినతి పత్రాన్ని అందించడం జరిగిందని రఫీ తెలిపారు.




AJP
All India Janatha Pariwar Party
# 4-145, Satyaharichandra Colony, (P) Chandur, Dist :Nalgonda.
Md.Rafi
Dist: NALGONDA (Inc)
9182 973 695
Dt: 10-March-2026
వినతి పత్రం

## పైప్ లైన్ మరమ్మతులు చేయించిన లూసీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్‌మార్చి 10**

ముచ్చర్ల గ్రామపంచాయతీలో సర్పంచి జాయి లూసీ ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సరఫరా లో ఇబ్బందులు కలగకుండా పైప్లైన్ మరమ్మతులు చేయించడం జరిగింది



# ఈవీఎం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

### ఈవీఎం గోదాశీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

జిల్లా కేంద్రశీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాశీను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీసీ ఫుటేజ్ ల గదుల పనితీరు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ లక్ష్మి కిరణ్ ఆర్డీవో కె. మహేశ్వర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేనీ శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి దేవిశెట్టి నవీన్ కుమార్, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్ బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇల్లు కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

### - కూల్చివేతకు కారణమైనవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

58వ డివిజన్ లోని బోయవాడకు చెందిన నిరుపేద అయిన లైన్ మంగ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని దీనిని నిర్మిస్తున్న సమయంలో ప్రహరీ గోడను ప్రజా ప్రతినిధుల అండ దండల తో మునిసిపల్ అధికారులు కూల్చి వేశారని ఇది దుర్మార్గమైన చర్య అని బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని న్యా లపట్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కూల్చిన ప్రహరీ గోడను సిపిఐ నాయకులు పరిశీలించారు.
ఈ సందర్భంగా లిన్యాలపట్ల రాజులి మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో నాయకులు మారారు తప్ప ప్రజల జీవన ప్రమాణాలు మారలేదని పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే కూడా భరించలేని స్థితిలో ప్రజా ప్రతినిధులు ఉండడం సిగ్గుచేటు అన్నారు.
ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న మహిళకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా డి ఆర్ ఎఫ్ సిబ్బంది వచ్చి గోడను అన్యాయంగా కూల్చివేశారని నగరంలో అధికారుల అవినీతికి అంతులేకుండా పోతుందని పేదవాడి కి ఒక న్యాయం ఉన్నవాడికి ఒక న్యాయంగా అధికారులు వ్య వరిహరిస్తున్నారని అధికారుల తీరు చాలా దుర్మార్గంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన వెనుక బిజెపి నేతలు హస్తము ఉన్నట్లు అనుమానాలు వస్తున్నాయని గతంలో కూడా బిఆర్ఎస్ నాయకులు ఇలా చేస్తే నగరంలో ప్రజలు ఛీ కొట్టారని అది బిజెపి నాయకులు గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని నాయకులు పేదలపై దౌర్జన్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఒక బడా వ్యాపారవేత కోసం ఓ కార్పోరేటర్ ఆ స్థలాన్ని అమ్మమని ఒత్తిడి చేయడంతో సదరు కుటుంబం అమ్మకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుందనె నేపంతో గోడను కూల్చివేయడం నీచమైన చర్య అన్నారు. భూ యజమాని వెంటనే కూల్చిన ప్రహరీ గోడ నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన పేదల పక్షాన చేస్తామని వారు హెచ్చరించారు.



లిఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బాధితురాలు లైన్ మంగా, లైన్ మల్లేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ న్యాయవాదుల సంఘం ఎన్నికలు ఈనెల 26న

**కరీంనగర్ లీగల్ నేషనలిస్ట్ వాయిస్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అతిపెద్ద బార్ అసోసియేషన్ (న్యాయవాదుల సంఘం) కరీంనగర్ జిల్లా కోర్టుది కాగా దీనికిసంబంధించి2026- 27 నూతన కార్యవర్గం ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల అధికారిగా నియమితులైన సీనియర్ న్యాయవాది ఎం రామకృష్ణ చారి విడుదల చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ఈనెల 9 నుండి 11 వరకు, వాటి పరిశీలన 12న, సరియైన నామినేషన్ల ప్రకటన 13న, నామినేషన్ల ఉపసంహరణ 16న ఉంటుందని ఆయన తెలిపారు. పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను 17న ప్రకటించనున్నట్లు, పోటీ చేసే అభ్యర్థుల పరిచయం 23న ఉండనుండగా, ఎన్నికలను 26న ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలను అదే రోజు సాయంత్రం ప్రకటించనుండగా ఎన్నికైన అభ్యర్థులు ఏప్రిల్ ఒకటో తేదీ రోజున బాధ్యతలు స్వీకరించనున్నారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ లో మొత్తం 1300 పైగా న్యాయవాదులు సభ్యత్వం కలిగి ఉండగా వారిలో 1080 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారంతో నామినేషన్ల స్వీకరణ ముగియనుండగా పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.



# మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - కాల్వ శ్రీరాంపూర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్





**పెద్దపల్లి జిల్లా, మార్చి 10 (నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి):**

విద్యార్థినులకు మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేజీబీవీలోని తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ ఏరియాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కేజీబీవీ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినులకు అందించే ఆహారం విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన పోషకాలు అందేలా చూడాలని తెలిపారు. అంతకు ముందు ఓదెల మండలం కొలనూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లీయరెన్స్ అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మాస్టీ కాలనీ నుంచి స్మశాన వాటిక వరకు జజ రోడ్ పనుల పరిశీలన

**పెద్దపల్లి నేషనలిస్ట్ వాయిస్**

మాస్టీ కాలనీ నుంచి స్మశాన వాటిక వరకు నిర్మిస్తున్న జజ రోడ్ పనులను సర్పంచ్ బంగారి రమేష్ స్థానిక పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. పరిశీలనలో, రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న సిమెంట్ మిశ్రమం, మందం, పనుల నాణ్యతను పూర్తిగా పరిశీలించారు. కార్మికులకు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తిచేయాలని, నాణ్యతలో ఎటువంటి రాజీ పడకుండా ఉండాలని సూచనలు ఇచ్చారు. స్థానిక ప్రజలు స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణం కొనసాగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తయిన తర్వాత రవాణా సౌకర్యాలు మెరుగవుతాయని, దైనందిన ప్రయాణంలో అందరూ లాభపడుతారని ప్రతిపాదించారు. ప్రముఖంగా, ఈ రోడ్డు నిర్మాణం ప్రాంతీయ వాణిజ్య, విద్యా, సామాజిక కార్యకలాపాల కోసం కీలకమైన మార్గంగా నిలవనుంది. మాస్టీ కాలనీ నుండి స్మశాన వాటిక వరకు జజ రోడ్ పూర్తి కావడం ద్వారా స్థానిక జీవనవిధానంలో సరళత భద్రత పెరుగుతుందని ఆశాజనకంగా భావిస్తున్నారు.



# చలో హైదరాబాద్ గన్ పార్క్ మిలీనియం మార్చ్ విజయవంతం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

(మంగళ వారం) రోజున చలో హైదరాబాద్ గన్ పార్క్ లో నిర్వహిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం,తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఆధ్వర్యంలో మిలీనియం మార్చ్ డే కార్యక్రమనికి , కరీంనగర్ తెలంగాణ చౌరస్తా (గీత భవన్) నుండి జెండా ఊపి బస్ లు ప్రారంభిచ్చిన ఉద్యమ కారుల జేఏసీ చైర్మన్ వెంకట మల్లయ్య, ఉద్యమ కారుల ఫోరం నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్, ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మిలీనియం మార్చ్ కి తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ నాలు మూలల నుండి లక్షలాది మంది బయలుదేరడం జరిగిందన్నారు. అనంతరం గన్ పార్కు చేరుకుని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నకు ప్రో కోదండరాం, విమలక్క, అద్దంకి దయాకర్, చీమ శ్రీనివాస్, ప్రఫుల్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్యఅతిధి లుగా పాల్గొంటురని అన్నారు,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉత్తర తెలంగాణ అధ్యక్షులు ఐల ప్రసన్న, , నగర అధ్యక్షులు గొడిశల రమేశ్ గౌడ్ , కరీంనగర్ జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల రాజు,మంద వెంకన్న,నర్సిశీగోజు సాగర్, తోట రాకేష్,చిందశీ రాజేశం, బూర్ల ప్రకాష్, వాసం సత్యనారాయణ, బండ గోపాల్ రెడ్డి, గాజర్ల పెంటయ్య, లింగంపల్లి సత్యనారాయణ, పల్లె మురళి, పెద్దపల్లి మధుసూదన్, తోట రాకేష్, ఐల ప్రసన్న, కళ్యాణపు రేఖ, తిరుమల్ రెడ్డి, రాధ, సరస్వతి,రోజా,ఇరుముల్ల మల్లేశం, ఆసియా సుల్తానా,అలువాల రాజు ,రాజేంద్ర ప్రసాద్ మహిళా ఉద్యమ కారులు 300 మంది పాల్గొన్నారు...



# పంచాయతీ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలి

### - మండల స్థాయిలో ప్రభుత్వ భవన నిర్మాణ లక్ష్యాన్ని నిర్దేశించాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా - ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సమీక్ష

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన పలు ప్రభుత్వ భవనాల నిర్మాణ పనుల పురోగతిపై డిఆర్డిఓ, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ కార్యక్రమం ద్వారా మంజూరైన గ్రామపంచాయతీ, అంగన్వాడి, పాఠశాల, ఇతర భవనాల నిర్మాణంలో వేగం పెంచాలని అన్నారు. ఇంకా ప్రారంభం కానీ పనులపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. స్థలం కొరత ఉన్న గ్రామాల్లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని ఆదేశించారు. మండల స్థాయిలో సర్పంచ్, కార్యదర్శి, ఏఈ, డిఈ, ఎంపీడీవోలు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవన నిర్మాణాల వేగవంతానికి, అక్కడ ఎదురయ్యే సమస్యల పరిష్కరించాలని తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్లాబ్, రూఫ్ లెవెల్ కు చేరుకున్న భవన నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రారంభించేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డి ఓ శ్రీధర్, పంచాయతీరాజ్ ఈఈ రహమాన్, ఎంపీడీవోలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# మధురమైన ఫ్లూట్ వాయించి ఆకట్టుకున్న కూనారం యువకుడు బందెల సంపత్ ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలి

**పెద్దపల్లి జిల్లా, మార్చి 10 (నేషనలిస్ట్ వాయిస్)**

: కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామానికి చెందిన యువకుడు బందెల సంపత్ తన లిలివేణువు (బాంబుతో తయారు చేసిన ఊదే సంగీత వాయిద్యం)లిలిని వాడి మధురమైన స్వరాలను వాయించాడు. తన ఫ్లూట్ వాయించడం వలన సంగీత ప్రియులు సంగీతంలో మునిగితేలుతూ, సంగీత ఆనందాన్ని అనుభవిస్తున్నారు. చిన్ననాటి నుంచే సంగీతం పట్ల ఆసక్తి పెంచిన సంపత్, క్రమపద్ధతిగా సాధన చేసి స్వీయ శ్రమతో రాగాలను నేర్చుకున్నాడు. గ్రామస్థులు అతని ప్రతిభను ప్రశంసిస్తూ, మునుపటి కన్నా ఎక్కువగా గుర్తిస్తున్నారు. ఈ సందర్భంగా సంపత్ తన ప్రతిభను గుర్తించి, తన ప్రభుత్వం సహాయం అందించాలి అని విన్నవించుకుంటున్నాడు. సాధారణ కుటుంబ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, తాను సాధించిన ప్రతిభ ద్వారా తన కలను నెరవేర్చాలని, భవిష్యత్తులో సంగీత రంగంలో వెలుగులోకి రావాలని ఆశిస్తున్నాడు. సమయానికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తే, ఇది అతని జీవితంలో మూలమలుపుగా మారుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. సంపత్ తన ప్రతిభను కొనసాగిస్తూ, గ్రామస్థుల ముందే ప్రదర్శనలు ఇవ్వడం, సాధనలో క్రమపద్ధతిగా ముందుకు సాగడం ద్వారా భవిష్యత్తుకు కొత్త దిశను తీసుకువస్తాడని, ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల తన కల నిజం అవుతుంది అని ఆశిస్తున్నాడు. ఈ ఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలానికి ఒక ఆకర్షణీయమైన సంఘటనగా నిలిచింది, యువ ప్రతిభలకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఒక ఉదాహరణగా మారింది.



# పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులందరూ చక్కగా చదువుకోవడానికి, క్రమ శిక్షణ కలిగి ఉండటానికి పాఠశాలల ప్రధానో పాధ్యాయ, ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని, రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలల లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఎంఈఓ పి వి డి ఎల్ నరసింహారావు అన్నారు. మంగళవారం నాడు వినగడప ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు తనిఖీ చేశారు. విద్యార్థుల అసెంబ్లీ కార్యక్రమాన్ని, పాఠశాలకు చెందిన రికార్డ్స్, రిజిస్టర్లు, రిజిస్టర్ ల మెయింటెన్సును, విద్యార్థుల విద్యా ప్రతిభ పాట వా లను పరిశీలించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నటువంటి ప్రధాన ఉపాధ్యాయ, ఉపాధ్యాయులను అభినందించారు. మధ్యాహ్న భోజన పథకాలను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కురిచేటి శ్రీనివాసరావు, వి రమేష్ జెడ్ పి సాగర్, శ్రీమతి పద్మ, సిహెచ్ రమేష్, జయరామిరెడ్డి, బుద్ధారెడ్డి, సిఆర్పి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన, ప్రభుత్వ పథకాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

## - సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ ఏర్పాట్లపై సమీక్ష





**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12న సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్, వైస్ చైర్మన్ లకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అమలు చేయడంలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని అన్నారు. నూతనంగా ఎన్నికైన వారు సహా, ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమాలపై అవగాహన ఉండాలని తెలిపారు. అందువల్ల ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాలు, కార్యక్రమాలు, వాటి అమలు, లబ్ధి పొందే విధానంపై వివరించాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర,పై అవగాహన కల్పించాలని అన్నారు. 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ గురించి స్పష్టంగా తెలిపాలని, ఈ కార్యక్రమంలోని 10 అంశాలు వాటి ప్రాధాన్యతను వివరించాలని అన్నారు. మహిళల, పిల్లల సంరక్షణ చట్టాలు, హెల్ప్ లైన్ నెంబర్లు, ఇందిరమ్మ ఇండ్లు, వాటి పురోగతి, గృహాలకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు, విద్య, వైద్య శాఖల్లో అమలు చేస్తున్న నూతన విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ డిడి నాగలేశ్వర్, డి వై ఎస్ ఓ శ్రీనివాస్, హౌసింగ్ శాఖ పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న : ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోనిబండల్‌గూడ నేతాజీనగర్ ఖాజా గారిబే నవాజ్ మసీద్ నందు మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాగ మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, జబ్బర్, షాబుద్దీన్ , అక్రమ్, యాసిన్, సోహియల్, గోరి, పద్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.





# బస్టాండ్ వద్ద ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్: 57 ఆటోల స్వాధీనం

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్మార్చి**

ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆదేశాల మేరకు నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. మంగళవారం స్థానిక బస్టాండ్ ఇన్ గేట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు భారీ స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా ఆటోలపై దృష్టి సారించిన పోలీసులు, సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించారు. ఈ క్రమంలో,డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం. టాప్ నంబర్లు ప్రదర్శించకపోవడం. వాహన ధ్రువ పత్రాలు (=జ, ×అంబతీుఅషివ) లేనివి. నెంబర్ ప్లేట్లు సరిగ్గా లేని 57 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులకు, డ్రైవర్లకు మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, అన్ని రకాల పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో రిజర్వు ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ఎస్సై ప్రమోద్ రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.





# డాక్టర్ కలాం డిగ్రీ కళాశాల: ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**పటాన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

పాటన్ చెరు డాక్టర్ కలాం డిగ్రీ కళాశాల: ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరులో 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా రికార్డుల నిర్వహణ, కార్యాలయాలు, త్రాగునీరు ట్యాంకుల పరిశుభ్రతను బోధనేతర సిబ్బంది నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్.ఎం.ప్రవీణ ఈ విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.అరుణ్ కుమార్, ఎం.సంగమేశ్వర్, కె.రాజమణి, పోచమ్మలతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# కీర్తిశేషులు మెట్టు కృష్ణ యాదవ్ వర్ధంతి సభలో పాల్గొన బేరి రామచంద్ర యాదవ్

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

పటాన్చెరు వాస్తవులు కీర్తిశేషులు మెట్టు కృష్ణ యాదవ్ దశదినకర్మకర్మానికి చిత్రపటానికి పూలమాలతో పూజించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెల్పడం జరిగింది . తెలంగాణ బిసి కులాల ఐక వేదిక బేరి రామచందర్ యాదవ్ . సంగారెడ్డి జిల్లా యాదవ్ మహాసభ అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్ , ఉపాధ్యక్షులు పెరుగు రమేష్ యాదవ్ . సంగారెడ్డి జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు. పి గణేష్ యాదవ్ , ఆర్సిపురం యాదవ్ సంఘం అధ్యక్షులు లకుడారం మల్లేష్, ఒగ్గు కృష్ణ యాదవ్ ,శంకర్ ముదిరాజ్, మరి తదితరులు పాల్గొన్నారు.



# 10వ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

పదవతరగతి పరీక్షల ఏర్పాట్లపై విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు శ్రీహరి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాంతీయ సంచాలకులు, జిల్లా స్థాయి పరిశీలకులు, జిల్లా విద్యాశాఖాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి శ్రీమతి అశ్వినీ తానాజి వాకడే వీడియో కాన్ఫరెన్స్కు హాజరై మాట్లాడుతూ మార్చి 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి బోర్డు పరీక్షల ఏర్పాట్లలో భాగంగా అన్ని సెంటర్లలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్ ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీరు, తదితర అన్ని వసతులు కల్పిస్తున్నామని, మెడికల్ క్యాంప్ ప్రతి సెంటర్లో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. విద్యార్థులకు రవాణా ఏర్పాట్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 73 పరీక్షా కేంద్రాలలో 13157 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు.






# కాల్వ శ్రీరాంపూర్‌లో నూతన ఎం.ఆర్.ఓ కార్యాలయం ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**పెద్దపల్లి జిల్లా, మార్చి 10 (నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి):**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 75 లక్షల రూపాయల గ్రాంట్ నిధులతో నిర్మించిన నూతన మండల రెవెన్యూ అధికారి (ఎం.ఆర్.ఓ) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించి భవనంలోని సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎం.ఆర్.ఓ కార్యాలయ నిర్మాణం చాలా కాలంగా పెండింగ్‌లో ఉండగా, ఇప్పుడు అన్ని వసతులతో కూడిన ఆధునిక కార్యాలయం ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యాలయం ద్వారా మండల ప్రజలకు రెవెన్యూ సేవలు వేగవంతంగా అందడంతో పాటు వారి సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు నేరుగా సేవలు అందించే రెవెన్యూ శాఖకు మండల స్థాయిలో సదుపాయాలతో కూడిన కార్యాలయం ఏర్పాటవడం అభివృద్ధికి సంకేతమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతోందని తెలిపారు.మండల తహసిల్దార్ జగదీశ్వర్ రావు మాట్లాడుతూ మండల ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత సమర్థంగా, పారదర్శకంగా అందించేందుకు కొత్త కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, ఎంపీడీఓ రామ్మోహన్ చారి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# మనం సైతం.....కొండగట్టుకు

- భాజా భజంత్రీలతో.....కనీవినీ ఎరగని రీతిలో సక్సెస్ చేద్దాం....
- 14న పొద్దున్నే 6 గంటలకే చేరుకుందాం
- టెన్త్ పరీక్షా విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేద్దాం...
- వేలాది మందితో కలిసి బండి సంజయ్ మహా పాదయాత్ర
- బీజేపీ సీనియర్ నేతల భేటీ
- అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చ

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న జరపతలపెట్టిన "మహా పాదయాత్ర"కు మేము సైతం అంటూ బీజేపీ శ్రేణులు తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా "అంజన్న ఆశీర్వాద యాత్ర" సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై ఈరోజు (మంగళవారం) సాయంత్రం కరీంనగర్ లో బీజేపీ నాయకులు సమావేశమయ్యారు. బీజేపీ సీనియర్ నేత డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీ భండారి శాంతికుమార్, మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపీ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14న చేపట్టే "అంజన్న ఆశీర్వాద యాత్ర"లో ఎదురైన సమస్యలపై చర్చించారు. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున....పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతి పత్రం అందజేయాలని నిర్ణయానికి వచ్చారు. అదే సమయంలో 14న (శనివారం) ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి చేరుకునేలా మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరికీ సమాచారం ఇవ్వాలని తీర్మానించారు.అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు, బీజేపీ శ్రేణులు, కాషాయ దళం తరలి వచ్చే అవకాశం ఉందని... ఇప్పటికే కరీంనగర్ లోని "మేం కూడా పాల్గొంటాం" అంటూ పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు, హిందుత్వ వాదులు, భక్తమండళ్ల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యుల నుండి ఫోన్లు వస్తున్నాయని స్థానిక కార్పొరేటర్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి, శాంతి కుమార్ మాట్లాడుతూ 'అంజన్న ఆశీర్వాద యాత్ర"లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసే అవకాశాన్ని కల్పించేలా ఏర్పాట్లు చేయాలని ఆయా జిల్లాల అధ్యక్షులను కోరారు.ముఖ్యంగా బీజేపీలో బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులే కాకుండా భక్తమండళ్లు, హిందుత్వ వాదులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు సైతం ఈ పాదయాత్రలో బండి సంజయ్ తో కలిసి నడుస్తామంటూ పెద్ద ఎత్తున ఫోన్లు వస్తున్నాయంటూ.... సమావేశంలో పలువురు ప్రస్తావించగా..."రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా భక్తి పాటలు, డీజే సౌండ్, డప్పు సప్పుళ్లతో నభూతో నభవిష్యత్ అనేలా "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను విజయవంతం చేయాలన్నదే బండి సంజయ్ గారి ఆలోచన". అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుందాం" అంటూ శాంతి కుమార్ తెలిపారు. అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనే వారందరికీ ఆద్యంతం ఇబ్బందుల్లేకుండా భోజన, ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అదే సమయంలో యాత్ర ఆరంభం మొదలు కొండగట్టు అంజన్న ఆలయ సన్నిధికి చేరే వరకు ప్రతి ఒక్కరి మదిలో మెదిలేలా "అలంకంరణ" ఏర్పాట్లు చేయాలని కూడా నిర్ణయించారు. కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి బయలు దేరినప్పటి నుండి కొండగట్టు అంజన్న సన్నిధికి చేరే వరకు...... ప్రతి ఊరిలో, ప్రతి మండల కేంద్రంలో "అంజన్న ఆశీర్వాద యాత్ర"కు భాజీ భజంత్రీలతో ఘన స్వాగతం పలికేలా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.







**పాదయాత్ర ప్రారంభమయ్యేదిలా....**

14న ఉదయం 7 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభమవుతుంది. రేకుర్తి, కొత్తపల్లి, గంగాధర, పూడూరు, కొడిమ్యాల, మల్యాల మీదుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకుంటారు. దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. మరోవైపు నూతన ప్రజాప్రతినిధులతో కలిసి బండి సంజయ్ పాదయాత్రకు వస్తుండటంతో... ఆయా గ్రామాల్లోని, కాషాయ కార్యకర్తలు, హిందుత్వ వాదుల్లో జోష్ నెలకొంది. సంజయ్ పాదయాత్రకు మంగళహారతులు, పూలతో ఘన స్వాగతం పలకాలని నిర్ణయించారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో దారిపొడవునా పాదయాత్ర చేసే కార్యకర్తలు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు అవసరమైన మేరకు పులిహోర ప్యాకెట్లను కూడా సిద్ధం చేయనున్నారు. ఈ పాదయాత్రలో పలు స్వచ్ఛంద సంస్థలు, భక్త మండళ్లు సైతం ఈ పాదయాత్రలో పాల్గొనే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమయ్యాయి.

# వెలిమెల తండా అమ్మవారి విగ్రహం ధ్వంసం

**ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ కొత్త విగ్రహం ఏర్పాటు హామీ**

**సంఘటన శాంతి పూజతో ముగిసింది.. భక్తులకు అన్నదానం, దేవాలయానికి గ్రిల్స్ ప్రతిపాదన**

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

పటాన్‌చెరు నియోజకవర్గం ముతంగి డివిజన్‌కు చెందిన వెలిమెల తండాలో ఉన్న అమ్మవారి దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసి, నగలను దొంగిలించారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే తండా ప్రజలు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ సీనియర్ నేత కాల్వగడ్డ రాజ్‌కుమార్‌కు సమాచారం అందించారు.అమ్మవారికి శాంతి పూజ, అన్నదానం కోరికఅమ్మవారికి శాంతి పూజ చేయించాలని, పూజకు వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయాలని తండా ప్రజలు కోరారు. ఈ కోరికకు రాజ్‌కుమార్ పెద్ద మనసుతో సానుకూలంగా స్పందించి, తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు.కొత్త విగ్రహం, గ్రిల్స్ ఏర్పాటు.. రాజ్‌కుమార్ హామీశాంతి పూజకు హాజరైన రాజ్‌కుమార్, ధ్వంసమైన అమ్మవారి విగ్రహాన్ని చూసి చాలా బాధపడ్డారు. వెంటనే కొత్త విగ్రహాన్ని తయారు చేయించి ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి దొంగతనాలు జరగకుండా దేవాలయానికి గ్రిల్స్‌లు పెట్టిస్తానని తెలిపారు.తండా ప్రజల సంతోషం, భోజనం సమ్మేళనంరాజ్‌కుమార్ మాటలు విని తండా ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రాజ్‌కుమార్ తండా ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఈ సంఘటన ఆయన సేవా మనసును మరోసారి తెలియజేసింది.



# సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో హ్యాకథాన్ కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, 10 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఇన్‌స్టిట్యూషనల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మార్చి 3, 2026 నుండి మార్చి 9, 2026 వరకు హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500కు పైగా విద్యార్థులు పాల్గొని తమ తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ డాక్టర్ జి. నాగయ్య, డైరెక్టర్ జి. భగత్, సెక్రటరీ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్, ఐఐసి కోఆర్డినేటర్ కందే శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి. శేఖర్ బాబు మాట్లాడుతూ. విద్యార్థులు ఈ కార్యక్రమాలకు హాజరవడం ద్వారా కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై మరింత జ్ఞానాన్ని పొందుతారని ఆ సాంకేతికతను నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించవచ్చని తెలిపారు. ప్రిన్సిపల్ చేతుల మీదుగా విజేతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.



# చిట్యాల నూతన ఎస్సై పోచంపల్లి సతీష్ బాధ్యతల స్వీకరణ

**చిట్యాల, మార్చి 10 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్:**



చిట్యాల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పోచంపల్లి సతీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో భూపాలపల్లి టౌన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన జి. శ్రావణ్ కుమార్ స్థానంలో సతీష్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రావణ్ కుమార్ భూపాలపల్లి టౌన్ కి బదిలీ అయినారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి సతీష్ మాట్లాడుతూ... మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన పోలీస్ సిబ్బందితో సమావేశమై మండల పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.

# కొలనూరు ఆర్ఓబీ మంజూరు ఓదేలు ప్రాంతానికి కూడా సాధిస్తాం: ఎంపీ వంశీ కృష్ణ

**పెద్దపల్లి: నేషనలిస్ట్ వాయిస్**



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, కొలనూరు ప్రాంతానికి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ారీ) మంజూరు కావడం స్థానిక ప్రజలకు సంతోషకరమైన విషయమని తెలిపారు. కొలనూరు మరియు ఓదేలు ప్రాంతాల్లో రైల్వే గేటు కారణంగా ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను రైల్వే అధికారులు గుర్తించారని, ఈ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన వివరించారు.రైల్వే అధికారులు కొలనూరు ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంలో స్వయంగా ఆన్‌సైట్ పరిశీలన నిర్వహించారని, ఈ సందర్భంలో ఓదేలు ప్రాంతానికి కూడా ారీ అవసరమని వివరించారని వంశీకృష్ణ చెప్పారు. మొదటగా, రైల్వే శాఖ కొలనూరుకు మాత్రమే ారీ మంజూరు చేసి, ఓదేలు ప్రాంతానికి కాబట్టి సాధ్యం కాదని తెలిపారు. అయినప్పటికీ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిరంతరం ప్రయత్నాలు కొనసాగించినట్లు ఆయన తెలిపారు.వంశీకృష్ణ మాట్లాడుతూ, రైల్వే శాఖకు పలుమార్లు లేఖలు, రిప్రెజెంటేషన్లు అందించిన ఫలితంగా కొలనూరు ప్రాంతంలో ారీ నిర్మాణానికి రైల్వే శాఖ అంగీకరించినట్లు చెప్పారు. అదే విధంగా, ఓదేలు ప్రాంతానికి కూడా ారీ మంజూరు అయ్యేలా ప్రయత్నాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రెండు ప్రాంతాల్లో రవాణా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం కోసం కొనసాగుతున్న కృషిని స్థానికులు అభినందిస్తున్నారు. కొలనూరు ారీ నిర్మాణం ప్రారంభమై త్వరలోనే పూర్తి అవుతుందని, అందులో ప్రజలకు ప్రయోజనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ పై స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన - సీఎస్ కె.రామ కృష్ణ రావు

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్

**కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి- 10:**

99 రోజుల కార్యాచరణ పై స్థానిక ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని సి ఎస్ కే రామకృష్ణారావు తెలిపారు మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి ఈ కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాలి హాజరయ్యారు. ఈ సందర్భంగా లిసీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ,లి మార్చ్ 6 నుంచి జూన్ 12 వరకు చేపట్టనున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, ఫైల్ క్లియరెన్స్ జిల్లా లలో బాగా జరుగుతుందని అన్నారు. మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సీఎస్ సూచించారు. నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజా ప్రతినిధులు పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో వారి భాగస్వామ్యం కీలకం కానుందని సీఎస్ తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో 99 రోజుల కార్యాచరణ ఉద్దేశం అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజేయాలన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణ 10 థీమ్స్ తో జరుగుతుందని, వీటికి సంబంధించిన శాఖ అధికారులు వచ్చి జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయో, అందులో ప్రజా ప్రతినిధులు పోషించాల్సిన పాత్ర గురించి స్పష్టంగా సమాచారం అందించాలన్నారు. 99 రోజుల కార్యాచరణ లో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ , వార్డు సభ్యులు, పోషించాల్సిన పాత్ర గురించి స్పష్టంగా వివరిస్తూ తెలుగులో ట్రైనింగ్ మేటిరియల్ జిల్లాలకు పంపామని అన్నారు. నగరాభివృద్ధి క్రింద తెలంగాణ ప్రభుత్వం 1400 కోట్ల రూపాయలు , టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద 2600 కోట్ల రూపాయలు అర్బన్ లోకల్ బాడీస్ కు మౌలిక వసతుల కల్పన పనుల నిమిత్తం అందించిందని అన్నారు.పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనమైన గ్రామాల మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు అందించామని అన్నారు. అమృత్ 2.0 క్రింద గత సంవత్సరం మంచి పురోగతి సాధించినట్లు, ఈ పనులు త్వరగా పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ ప్రణాళిక ప్రతి మున్సిపాలిటీ తయారు చేసుకోవాలని, సీఎం ఆదేశాల






మేరకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కార్పొరేటర్లకు గుర్తింపు కార్డులు అందించాలన్నారు. ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి అవసరమైన అన్ని లాజిస్టిక్ ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి మంచి స్పీకర్లు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాల గురించి స్పష్టంగా వివరించాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు

### స్త్రీ విద్య కోసం జీవితాన్ని ధారబోసిన వీరవనిత సావిత్రిబాయి: పూలే కమిటీ

**హుజూరాబాద్, మార్చి 10 నేషనలిస్ట్ వాయిస్**

హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక జ్యోతిబాపూలే కూడలిలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలను హుజూరాబాద్ పూలే కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ నేతృత్వంలో సభ్యులందరూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే కమిటీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం ఎన్నో అవమానాలను, సామాజిక చీత్కారాలను ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని ధారబోసిన ఆమె ప్రతి ఒక్కరి గుండెల్లో దేవత మూర్తిగా కొలువై ఉంటారని కొనియాడారు. నేడు మహిళలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారంటే అది సావిత్రిబాయి కృషి ఫలితమేనని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే పూలే దంపతుల ఆశయాలు నెరవేరుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మండల ఉప సర్పంచ్ల ఫోరం కన్వీనర్ వన్నాల శివాజీ, పూలే కమిటీ గౌరవ అధ్యక్షుడు సందేల వెంకన్న, ఇప్పకాయల సాగర్, చిలుకమారి శ్రీనివాస్, చీకట్ల సమ్మయ్య, ముషం రాజేందర్, గోస్కుల మధుకర్, తిరునగరి రమేష్, దేవునూరి బాబు, దివిటి సురేష్ బాబు, పోగు సమ్మయ్య, మావునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ఏజెన్సీ ఆదివాసులకు మత్స్యకారుల సంఘం లో సభ్యత్వం కలిపించాలని ఎమ్మెల్యే కు వినతి

**దండేపల్లి మార్చ్10నేషనలిస్ట్ వాయిస్**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రాజుగూడ గ్రామపంచాయతీ గిరిజనులు తాళ్లపేట్ "చెరువు సొసైటీ" లో "సబ్యత్వం కోసం" మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ. కొక్కిరాల. ప్రేమ్ సాగర్ రావు పి.ఏ శ్రీదర్ ద్వారా వినతి పత్రం సమర్పించగా, ఎమ్మెల్యే వెంటనే జిల్లా మస్త్యా శాఖ అధికారి "అవినాష్" కి ఫోన్ చేసి,నూతనంగా గిరిజన మస్త్యకారులను సంఘం లో సభ్యులుగా చేర్చుకోవాలని ఆదేషించినారు. తాళ్లపేట ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కంది. సతీష్ కుమార్ ఆద్వర్యంలో రాజుగూడ గ్రామపంచాయతీ గిరిజన మస్త్యకారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మస్త్య శాఖ అధికారినీ కలసి దారఖస్తులు అందజేసారు. ఈ కార్యక్రమంలో తాళ్లపేట్ మాజి సర్పంచ్ అడై. కాంతారావు రాజుగూడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పోటీ చేసిన అభ్యర్థి సాదం. బాపు తదితరులు పాలగొన్నారు.





# పశువైద్య శిబిరన్ని సద్వినియోగం చేసుకోండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి మార్చ్10నేషనలిస్ట్ వాయిస్**

పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం దండేపల్లి మండలం కోర్విచల్మా గ్రామంలో పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం త్రిమూర్తి తో కలిసి ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు అధిక పాల దిగుబడినిచ్చే మేలు జాతి దూడలను పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కృత్రిమ గర్భధారణతో పుట్టిన దూడలు కేవలం మూడు సంవత్సరాలు పెంచితే లక్ష విలువైన గేదెలుగా మారుతాయన్నారు. పశువులకు వచ్చే గాలికుంటూ వ్యాధులను గుర్తించి వెంటనే పశు వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. అనంతరం రైతులకు క్యాల్షియం, మినరల్ మిక్సర్ ప్యాకెట్లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్,ఉపసర్పంచ్ లు మరియు నాయకులు మండల మాజీ యువజన విభాగం అధ్యక్షులు ఆకుల దుర్గప్రసాద్ నాయకులు ముద్దసాని వేణు ముత్తే వెంకటేష్ మోటాపలుకుల సత్తయ్యముత్తే మల్లేష్ కారుకూరి తిరుపతి మోటపాలుకల కమలాకర్ కారుకూరి బాలయ్య మరియు పశు వైద్యసిబ్బంది పాల్గొన్నారు






# శ్రీ గణేష్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎలా సమంజసం

**ఇబ్రహీంపట్నం, 10 మార్చి నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా, నూతన కార్యవర్గం ఎంతవరకు సమంజసం అని శ్రీ గణేష్ నగర్ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని రాగన్నగుడాలో శ్రీ గణేష్ నగర్ కాలనీవాసులు కొంతమంది కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అయితే కాలనీ సభ్యులు లేకుండా కేవలం 10 మందితో కలిసి కార్యవర్గన్ని ఎలా ఎన్నిక చేస్తుందని కాలనీ వాసులు ఆరోపించారు. కాలనీలో మొత్తం 98 కుటుంబాలు నివసిస్తున్నాయి ఆదివారం కాలనీ సభ్యులందరూ కలిసి కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి ఉండగా ఎవరు రాకపోవడంతో కేవలం పది మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గానికి మినిమం సభ్యులు 30 మంది ఉండాలి. పది మందితో ఎన్నుకోవడం పట్ల పలు అనుమానాలు దారితీస్తున్నాయని కాలనీ వాసులు శ్రీ గణేష్ నగర్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ గంజి సంజీవరయుడు తెలిపారు.

# మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు గందరగోళం

### - బిజెపి పార్టీ నుండి గెలిచిన ఇద్దరు కౌన్సిలర్లు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకూడదాని పార్టీ నిర్ణయం

### - ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్

**ఇబ్రహీంపట్నం, 10 మర్చి నేషనలిస్ట్ వాయిస్**



రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు గందరగోళంగా సాగి ఎన్నిక ప్రక్రియ కొత్త మల్పులు తిరుగుతుందని తాజాగా బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బిజెపి పార్టీ తటస్థంగా ఉంటుందని ఏ పార్టీకి మద్దతు ఇవ్వబోమని చెప్పారు. బిజెపి పార్టీ నుండి గెలిచిన ఇద్దరు కౌన్సిలర్స్ కూడా ఏ పార్టీకి మద్దతు ఇవ్వకూడదు అని పార్టీ నిర్ణయించడం జరిగిందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ తెలిపారు.

# ద్వారక పుష్కరఘాట్ ను పరిశీలించిన

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి మార్చ్-10నేషనలిస్ట్ వాయిస్**

2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో, తెలంగాణలోని వివిధ జిల్లాల్లో పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.మంగళవారం దండేపల్లి మండలం ద్వారక ప్రాంతాల్లో గోదావరి ఘాట్లన్ను సంబంధిత అధికారులతో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించి శుభ్రత, నిర్మాణం, భక్తుల సౌకర్యాల పెంపు, మెరుగైన రహదారుల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. అందరూ బాధ్యతగా స్పందిస్తూ, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మునిమడుగు సత్యనారాయణ ఉపసర్పంచ్ కస్తూరి హారిక వెంకటేష్ గ్రాస్తులు పాల్గొన్నారు



# ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి - శ్రీనివాసరావు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 10.**

బయ్యారం మండలం ఇర్సులాపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు తనిఖీ చేశారు.మధ్యాహ్న సమయంలో పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై 60 డేస్ యాక్షన్ ప్లాన్ గురించి మాట్లాడారు.మార్చి 14వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి పాఠశాలకు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు.అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, హాస్టల్ సౌకర్యాలు,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా,వసతి సౌకర్యాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా.బి.శోభన్ బాబు,సర్పంచ్ సరోజినీ,సెక్రటరీ ప్రియా,వార్డెన్ లాలయ్య,రవి,కృష్ణవేణి, కాంతారావు,పిడి వాలు,తులసీదాస్, వెంకటేశ్వర్లు,రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామ న కాంగ్రెస్ జెండానే ఎగరాలి!!

**కలిసికట్టుగా పనిచేద్దాం వనపర్తి నియోజకవర్గం మొదటి వరసలో నిలబెడదాం!!**

**గ్రామ అధ్యక్షుడి, బూత్ కన్వీనర్ పాత్ర కీలకంగా ఉంటుంది!!**

**ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడి!!**

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ గ్రామ గ్రామాన సంస్థ గతంగా బలోపేతం అవ్వాలని, ఇందులో గ్రామ అధ్యక్షులతోపాటు బూత్ కన్వీనర్ల పాత్ర చాలా ప్రధానంగా ఉంటుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి పేర్కొన్నారు మంగళవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాల్లో ఏర్పాటుచేసిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు పార్లమెంట్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ ని బావి భారత ప్రధాని గా చేసింతవరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్విరామంగా శ్రమించాలని అందుకు ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న గ్రామ మండల స్థాయి కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని వారన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నాయకులుగా పార్టీ తరపున ఏర్పాటు చేసే వివిధ విభాగంలో ఉండే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ పార్టీపరమైన ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని వారు సూచించారు పార్టీ నాయకులుగా కార్యకర్తలుగా గ్రామ అధ్యక్షులుగా మండలాధ్యక్షులుగా వివిధ ఆర్గనైజేషన్ లో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల మనకెందుకులే అనే ధోరణిని విడనాడాలని, మనకెందుకులే అనుకునే వారెవరు కూడా రాజకీయంగా రాణించలేరని, అలాంటి వారి సహవాసంలో మనం ఉండకూడదన్నారు నాకేంటి అనే ధోరణి వదిలేసి నేనున్నాగా అంటూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అందరం కలిసి ముందుకెళ్తే గ్రామాల్లో మనకు ఎదురుపడే వారే లేరని ప్రతిపక్షాలన్నింటికీ పాతర వేయవచ్చునని వారన్నారు గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కోసం



పనిచేసే వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని వారు తెలిపారు సామాజిక మాధ్యమాల్లో వెనకబడి పోతున్నామని ప్రభుత్వం చేసే పనులను గ్రామంలోని ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత మనకుందని వారు సూచించారు ఈ సందర్భంగా వారు ఖిల్లా ఘణపురం మండలం, పెద్దమందడి గ్రామ అధ్యక్షులకు సంబంధించినటువంటి ఆశావాహుల పేర్లను వారు సేకరించారు అధ్యక్ష పదవి కోసం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తుదారుల వివరాల పూర్వాపరాలను పరిశీలించి కమిటీని త్వరలోనే ప్రకటించినట్లు వారు తెలిపారు తెలిపారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓ బి సి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాలకృష్ణ, మండలాధ్యక్షులు విజయ్ కుమార్, పెంటయ్య యాదవ్, సాయి చరణ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామ వెంకటయ్య, వెంకట్రావు, ఐ సత్య రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య , న్యాయవాది తిరుపతయ్య, నందిమల్ల త్రినాథ్, మొగిలి సత్య రెడ్డి, చీర్ల జనార్ధన్, టైలర్ రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసి రాజ్యాంగ హక్కులు - మా ఊర్లో మా రాజ్యం అమలు పై మరో పోరాటం

**శ్రీ చందా లింగయ్య దొర మాజీ శాసనసభ్యులు మరియు మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు ఆల్ ఇండియా ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ (జేఏసీ ) జాతీయ అధ్యక్షుడు డిమాండ్...?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ 10.**

భద్రాచలం జిల్లా హెడ్ క్వార్టర్ ఎస్ ఆర్ గార్డెన్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆదివాసి సంఘాలు ఉపాధ్యాయ ఉద్యోగ ఆదివాసి సంఘాలు స్థానిక సంస్థల ప్రతినిధులు సర్పంచులు ఆదివాసి మేధావులు ఆదివాసి న్యాయవాదులు మహిళాలి సంఘాలు విద్యార్థులు యువజన సంఘాలు కుల పెద్దల తో కాదు వాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ మా ఊళ్లో మా రాజ్యం సాధనకై శ్రీ పొడుగు. శ్రీనాథ్ (న్యాయవాది) అధ్యక్షతన జరిగిన సెమినార్ కు శ్రీ చందా లింగయ్య దొర జాతీయ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు హాజరై మాట్లాడుతూఆదివాసి రాజ్యాంగ హక్కులు మా ఊర్లో మా రాజ్యం సాధన కోసం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఆదివాసీలు ఏకమై మన ఆదివాసి హక్కులు మా ఊళ్లో మా రాజ్యం కోసం మరో పోరాటం చేయాలిఆదివాసి ప్రాంతాలలో ఉన్న ఆదివాసి వనరులు ఇసుక మద్యం గిరిజన ఇతరులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల అండదండలతో దోచుకొనుచున్నారుఆదివాసీ ప్రాంతాలలో ఉన్న 1/70 చట్టం పిసా చట్టం అటవీ హక్కుల చట్టం మొదలగు ఎన్ని చట్టాలు ఉన్న వాటిని తుంగలో తొక్కి ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా ఆదివాసి ఆర్థిక వనరులు ఆదివాసి ఆస్తులు భూములు కాజేయుచున్నారుఆదివాసి ఇసుక సొసైటీల పేరుతో గిరిజనేతర కాంట్రాక్టర్లు ఆదివాసులను మోసం చేసి ఇసుక క్వారీల ద్వారా వచ్చిన ఆదాయం దాదాపు రూ 67. వేల కోట్ల రూపాయలు గత 2014 నుండి 2026 వరకు వచ్చిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం మరియు గిరిజనేతర కాంట్రాక్టర్లు కలిసి దిగ మింగినారుసదరు ఆదివాసి ఇసుక వనరుల సొమ్మును స్థానిక ఆదివాసి ప్రాంత అభివృద్ధి కి ఖర్చు పెట్టాలని ఆదివాసి చట్టాలు చెప్పుచున్నవి కానీ చట్టాలను విస్మరించి (కెసిఆర్ ) ప్రభుత్వం నుండి ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ ఆదివాసులను ఆదివాసి ప్రాంత అభివృద్ధి మర్చిపోయి రాష్ట్ర ప్రభుత్వాలు గజనేతర కాంట్రాక్టర్ల ద్వారా ఇసుక ర్యాంపుల నుండి వచ్చే ఆదాయం మద్యం షాపుల నుండి వచ్చే ఆదాయం ను గిరిజనుల అభివృద్ధికి ఖర్చుపెట్ట కుండ ఇతర ప్రాంతాలకు వారి సోలాభాలకు ఖర్చు పెట్టు కొనుచున్నారు గ్రామ పంచాయతీలకు నిధులు లేవు సర్పంచులకు వార్డు సభ్యులకు మండల జిల్లా సభ్యులకు వారి ఖర్చులు జీవన ఉపాధి కొరకు కనీసం వారి ఆర్థిక సహాయం జీతాలు ఇవ్వాలి స్థానిక సంస్థలకు కేటాయించిన (29) ప్రభుత్వం శాఖలు స్థానిక సంస్థల ద్వారా నడిపించాలి ఆదివాసి మా ఊళ్లో మా రాజ్యం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఆదివాసి ఇసుక క్వారీల నుండి వచ్చిన 67 వేల కోట్ల రూపాయలను ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆదివాసి ప్రాంతాలను అభివృద్ధి పరచుటకు ఆదివాసి సొమ్ము ను రాష్ట్ర



ప్రభుత్వం తిరిగి పంపించాలని శ్రీ చందా లింగయ్య దొర డిమాండ్ చేసినారుఆదివాసి సెమినార్ లో ఆమోదం చేసిన తీర్మానములు జత పరచడమైనదిఈ సమావేశమునకు హాజరైన సభ్యులు1) శ్రీ చందా లింగయ్య దొర మాజీ శాసనసభ్యులు మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ (ఖమ్మం) మా ఎం ఫిల్ 2) శ్రీ పోడుగు శ్రీనాథ్ టీజీ రాష్ట్ర ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోఆర్డినేటర్ 3) శ్రీ పాయం సత్యనారాయణ టీజీ రాష్ట్ర కన్వీనర్ ఆదివాసి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ (జేఏసీ )4) శ్రీ వట్టం. నారాయణ దొర. తుడుం దెబ్బ మాజీ రాష్ట్ర అధ్యక్షులు5) శ్రీ రమణాల లక్ష్మయ్య తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్6) పూనెం. శ్రీనివాస్ టీజీ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు7) శ్రీ వాసం రామకృష్ణ దొర పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్8) ఊకె.రవి ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు (న్యాయవాది)9) వజ్జ. నరసింహారావు టీజీ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్10) గొగ్గల రామకృష్ణ ( ఆర్ కె) దొర ఏ జి ఏ ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు11) శ్రీ కొమరం.శ్రీను ఏ జి ఏ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి12) శ్రీ తాటి వెంకటేశ్వర్లు ఆర్+డి పీపీ 13) శ్రీ చీమల నరసింహారావు ఆదివాసి న్యాయవాదుల రాష్ట్ర కన్వీనర్14) శ్రీమతి కుంజ వెంకటరమణ టీజీ రాష్ట్ర కార్యదర్శి ఆదివాసి గిరిజన అభ్యుదయసంఘం15)శ్రీ పూనెం. నాగేశ్వరరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి16) శ్రీ వట్టం.కన్నయ్య తుడుందెబ్బ కార్యదర్శి17)శ్రీ సోయం సత్యనారాయణ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు18) జారే బిక్షం సీఐ ( రేటడ్ ) 19) మడి శంకర్ జాతీయ ఆదివాసి గిరిజన అభ్యర్థి సంఘం జిల్లా నాయకులు20) గొగ్గల.కృష్ణ. జాతీ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం కారకగూడెం మండలం అధ్యక్షులు21) శ్రీమతి. పూనెం.విజయలక్ష్మి జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మహిళా నాయకురాలు 22) శ్రీమతి ఎనిక.రజినీ జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మహిళా నాయకురాలువాసం అంజిబాబు తో పాటు నూటయాభై మంది పాల్గొనటం జరిగినది

# ప్రజా పాలన ప్రగతి కార్యచరణలో భాగంగా సర్పంచులకు మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం


**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికల్లో భాగంగా మార్చి 12న నిర్వహించబోయే గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్ తెలిపారు. మార్చి 12న నిర్వహించబోయే కౌన్సిలర్లు, సర్పంచుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం విధివిధానాలపై మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచుల పాత్ర చాలా కీలకమని అందువల్ల కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులకు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుంచేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ముందస్తు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. రెండు శేషన్లు వారిగా నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధిత మంత్రులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను సైతం శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానించి కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉదయం శేషన్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై అవగాహన కల్పించాలని, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విద్యా, వైద్యం పై ప్రభుత్వం ఇస్తున ప్రాధాన్యత, ఆయా పథకాల ద్వారా ఆయా మున్సిపాలిటీలు, గ్రామాల్లో లబ్ధిపొందిన లబ్ధిదారుల వివరాలు, ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాల పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. మధ్యాహ్నం షెషన్లో బాల్య వివాహాలు, రోడ్డు భద్రత, సామాజిక రుగ్మతలను అరికట్టడం, మున్సిపల్, పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానికంగా కళ్యాణ్ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇప్పటికే ప్రజాప్రతినిధులు అందరికీ ఆహ్వానం పంపడం జరిగిందనీ, మార్చి 12న నిర్ధారిత ప్రణాళిక ప్రకారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు మధ్యాహ్నం భోజనం సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ వనపర్తి జిల్లాలో మొదటి థీమ్ అయిన పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో , జడ్పీ సి ఈ ఓ యాదయ్య, డీఎస్పీ బాలాజీ నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి ఎన్నిక పట్ల హర్షం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 10.**

తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక పట్ల బయ్యారం కాంగ్రెస్ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను రాజ్యసభలో ప్రస్తావించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని సుధాకర్ రెడ్డి అన్నారు.



# మూసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**వెల్గటూర్ మార్చి10 నేషనలిస్ట్ వాయిస్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిధిలో గత 15 రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. మంగళవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి బహుమతి ముత్తునూర్, రెండో బహుమతి మొక్కట్రావుపేట గ్రామాలు విజయం సాధించాయి. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వెల్గటూర్ సర్పంచ్ బండమీద కవిత గోపి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధాన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మీరు నరేష్ గౌడ్, బందారి రాజేందర్, ఆర్గనైజర్ వడకపురం రాజు, ఎనగందుల నరేష్,ఉప సర్పంచ్ అక్రమ్,శ్రీను, శ్రావణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.







# మాడ్గుల.యాదగిరిదాతృత్వం అభినందనీయం తహశీల్దార్ సరోజ పావని

**మాడుగులపల్లి మార్చి 10 నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిన మండలంలోని సీత్యతండ గ్రామపంచాయతీ పరిధిలోని పుచ్చకాయలగూడెం గ్రామానికి చెందిన మాడ్గుల యాదగిరి దాతృత్వం అభినందనీయమని మండల తహశీల్దార్ సరోజ పావని,కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం,కళాశాల ,ప్రత్యేక అధికారి సునీత అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోనికస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాడ్గుల.యాదగిరి ఆర్థిక సహకారంతో అందించిన పరీక్ష ప్యాడ్ వాటర్ బాటిల్, పెన్ను లను మండలతహశీల్దార్ సరోజ పావని ,కస్తూర్బాగాంధీ బాలిక ల విద్యాలయం కళాశాల ప్రత్యేక అధికారి సునీత లు అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూవిద్యార్థులు కష్టమైనప్పటికీ ఇష్టంతో చదివి పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభను చాటాలని కోరారు. విద్యతోనే విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు ఆధారపడి ఉన్నందున విద్యార్థినులు ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలను పొంది కనిపించిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్యామ్, గ్రామ పాలన అధికారులు శ్రీనివాస్, రవి, కేజీబీవీ ఉపాధ్యాయులు మున్నీసా బేగం శ్రీదేవి లలిత రమణమ్మ శైలజ షాహిన్ చంద్రిక తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు!!

## ఘనంగా సావిత్రిబాయి పూలే129 వర్ధంతి వేడుకలు

**వెల్గటూర్ మార్చి10 నేషనలిస్ట్ వాయిస్**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 129 వర్ధంతి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి,జిల్లా ఉప అధ్యక్షులు మంతెన లక్ష్మణ్,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు చందు, దాసరి కొమురయ్య, వార్డు మెంబెర్ చెన్న సత్తయ్య, బొంగని నరేష్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బురగడ్డ శ్రీనివాస్, యాదవ సంఘం బైకని రవీందర్,దొనబండ శంకర్, మాజీ ఉపసర్పంచ్ నారాయణ స్వామి,అరుణ్, లచ్చయ్య, బొంగని తిరుపతి, దేవేందర్, శ్రీనివాస్,గంగాధరి నారాయణ అన్ని కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



## భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికల అధ్యక్ష పదవి బరిలో అడ్వకేట్ శ్రీ పాయం రవివర్మ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ 10.**

భద్రాచలం బార్ అసోసియేషన్ ఎన్నికలు 20262027 సందర్భంగా శ్రీ పాయం రవివర్మ ప్యానల్ మరియు సీనియర్ న్యాయవాదులు బలపరుస్తున్న క్రింది సభ్యులు ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ శ్రీమన్నారాయణ సమక్షంలో ఈ రోజు తమ నామినేషన్లు దాఖలు చేశారు.అధ్యక్షుడు: పాయం రవి వర్మఉపాధ్యక్షుడు: కె. ప్రకాశ్ రావుజాయింట్ సెక్రటరీ: సిహెచ్ విద్యాదరిలేడీ ప్రతినిధి: డి. సంధ్యఇది ఒక కొత్త, యువ నాయకత్వ బృందం. భద్రాచలం బార్ అభివృద్ధి మరియు అడ్వకేట్ల సంక్షేమం కోసం పనిచేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నారు. కాబట్టి గౌరవనీయులైన సభ్యులందరూ మా ప్యానల్‌కు మీ విలువైన మద్దతు మరియు ఆశీర్వాదం అందించాలని వినమ్రంగా కోరుకుంటున్నారు.



## ఆలయ నిర్మాణానికి 25 వేల విరాళం అందించిన మద్దుల గోపాల్ రెడ్డి

**వెల్గటూర్ మార్చి10 నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ మద్దుల గోపాల్ రెడ్డి ని కరీంనగర్ తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన జగదేవపేట్ గ్రస్తులు తమ గ్రామంలో ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడానికి కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టటం గురించి ఆలయ కమిటీ చైర్మన్, వైస్ ఛైర్మన్,మరియు సభ్యులు తెలపగా వెంటనే స్పందించి 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మండపం నిర్మాణం కొరకు విరాళం గా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏమైనా సహాయసహకారాలు కావాలన్నా మన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ గంగయ్య,వైస్ ఛైర్మన్ దేవేందర్ రెడ్డి మరియు సత్యనారాయణ రెడ్డి,రాజేష్ రెడ్డి,మల్లా రెడ్డి,రాయమలు,వేణు,సతీ శ్,ప్రసాద్,రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## కలమడుగు రైస్ మిల్ యజమానుల అరెస్ట్.

**జన్నారం 10 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల కలమడుగు గ్రామానికి చెందిన యాదగిరి లక్ష్మీకళ్యాని,యాదగిరి స్వదేష్ రావుల ను మంగళవారం అరెస్టు చేసినట్లుగా లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి తెలిపారు. సిఐ తెలిపిన పూర్తి వివరాల ప్రకారం క లమడుగు గ్రామ సమీపంలో గల లక్ష్మీనరసింహ మోడ్రన్ రైస్ మిల్లు ను నడుపుతున్న వీరు, ప్రభుత్వం నుండి వరి ధాన్యాన్ని ఆ మిల్లుకు అప్పగించగా వారు దానికి బదులు బియ్యం సరఫరా చేయాల్సి ఉండేది. అయితే 2022 /2023 /2024 సంవత్సరాలకు గాను 8 కోట్ల విలువైన ధాన్యం ప్రభుత్వం నుండి తీసుకొని ప్రభుత్వానికి అందజేయాల్సి న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు పంపించకుండా ప్రభుత్వానికి బకాయి పడ్డారు. అట్టి సొమ్మును ప్రభుత్వానికి చెల్లించనందున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకళ పోలీసుల సహకారంతో మంగళవారం కలమడుగు లోని రైస్ మిల్లుకువెళ్లి పంచనామా నిర్వహించి వారే రూరల్ పై ఫిర్యాదు చేయడంతో వాళ్ళిద్దరిని అరెస్టు చేసినట్లుగా సీఐ తెలిపారు.

రూ.3 కోట్లు 50 లక్షలతో అదనపు నియంత్రికల ఏర్పాటు!!

వనపర్తి పట్టణానికి అదనంగా 13 యాంత్రికల ఏర్పాటు!!

జిల్లా మొత్తంలో 250 నియంత్రికలు ఏర్పాటు!!

పట్టణంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన నూతన నియంత్రికను ప్రారంభించిన ఎమ్మెల్యే!!

**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

వేసవిలో విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలను తగ్గించేందుకు వనపర్తి జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో వనపర్తి జిల్లా వ్యాప్తంగా 250 నియంత్రికలను ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు ఇందులో 13 నియంత్రికలను వనపర్తి పట్టణంలోనే ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడం వలన ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని అందుకు అనుగుణంగానే ఈ నియంత్రికల ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, విద్యుత్ శాఖ అధికారులు ఎస్ ఈ తిరుపతిరావు, డి ఈ శ్రీనివాస్, ఏడి శ్రీనివాస్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఎస్ ఎస్ సి లో పదికి పది సంపాదించాలంటే ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలి.

### -ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్.

**జన్నారం 10 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

పదవ తరగతి పరీక్షలలో పదికి పది మార్కులు సంపాదించి ర్యాంకు సాధించాలంటే ఆత్మవిశ్వాసంతో ఇలాంటి భయానికి లోను కాకుండా పరీక్షలు రాయాలని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంగళవారంపి ఆర్ టి యు భవన్ లో ఆశ్రమ హై స్కూల్ బాలుర పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పరీక్షలు దగ్గర అనిపిస్తున్న కొద్ది పిల్లల్లో ఒత్తిడి, భయం పెరిగి ఆందోళన చెందుతారని,సమయ ప్రణాళిక చేసుకోకపోవడం,చదివినది సంపూర్ణంగా అర్థం కాకపోవడం, పరీక్ష ల లో ఫెయిలవుతానేమోనని భయం,మంచి మార్కులు వస్తాయో లేదో అనే భయం, తల్లిదండ్రుల నుండి ఉపాధ్యాయుల నుండి ఒత్తిడి, ఇలాంటి కారణాల చేత విద్యార్థులు ఆందోళన చెందుతారని,,ఈ పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే దృఢమైన సంకల్పం,ఆత్మవిశ్వాసం తో ఉండాలని,అప్పుడే పరీక్షలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విజయవంతంగా రాయగలుగుతారని ప్రముఖ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్ అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో మనస్సు ప్రశాంతంగా ఉంచుకోవాలని,ఇతరులతో పోలికలు చేసుకోకుండా, సమయ ప్రణాళిక, విషయ ప్రణాళిక తో పాటు సంసిద్ధతను ఏర్పరచుకొని పరీక్ష గదిలో మంచి ప్రదర్శన ఇవ్వాలని వారు కోరారు. పరీక్షకు వెళ్లే రోజు ఉదయాన్నే సంతోషంగా నిద్రలేవాలని,పరీక్షకు కావలసినవి ముందు రోజు సాయంత్రానికి సర్దుకోవాలని, తేలికపాటి అల్పాహారం తీసుకోవాలి,40 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళిక చేసుకోవాలని,గదిలో కూర్చున్నాక ఐదు నిమిషాల పాటు దీర్ఘంగా శ్వాస తీసుకుని వదలాలి, ప్రశ్నిపత్రాన్ని పూర్తిగా చదివి అందులోనుండి బాగా వచ్చినటువంటి జవాబుతో ప్రారంభించాలి,అన్ని ప్రశ్నలకు చక్కని దస్తూరితో సమాధానాలు రాయాలన్నారు.చివరి ఐదు నిమిషాలు పేపర్ ని మొదటి నుండి చివరి వరకు పరిశీలించాలని , ఎగ్జామ్ హాల్ నుండి బయటకు వచ్చాక రాసినటువంటి జవాబు పత్రం గురించి చర్చించ కూడదని చెప్పారు. అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజన్ మాట్లాడుతూ పిల్లలను సరియైన సమయంలో ప్రేరణ కల్పించారని ప్రముఖ సైకాలజిస్ట్ చూపినటువంటి మార్గంతో పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో 100% రిజల్ట్ వచ్చే విధంగా విద్యార్థులు నమ్మకంతో పరీక్ష రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు పిరాజి, విద్యార్థులు పాల్గొన్నారు.




## కుంట కబ్జాపై కదిలిన అధికార యంత్రాంగం.

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్, మార్చి 10.**

మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో 1428 సర్వే నెంబర్ లో గల నాయకుని కుంట గత కొంతకాలంగా కబ్జా కు గురవుతున్న విషయాన్ని గ్రామస్తులు,రైతులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశానుసారం మంగళవారం అధికారులు నాయకుని కుంటను ఇరిగేషన్ డిఈ నాగార్జున సాగర్,మండల తహసిల్దార్ నాగరాజు విబిజి రామ్ (ఉపాధి హామీ) ఏపిఎమ్ నరేష్ సందర్శించి నాయకుని కుంటపై విచారణ చేసి జిల్లా కలెక్టర్ కు పూర్తిస్థాయి నివేదిక పంపనున్నట్లు తహశీల్దార్ నాగరాజు తెలిపారు.మండలంలో ఎవరైనా అక్రమంగా చెరువులను,కుంటలను కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వారి ఆర్ఐ ఉపేందర్, సర్వేయర్ శివయ్య తదితరులు ఉన్నారు.




## ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ఖానాపూర్ ఎమ్మెల్యే

### - కళాశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం మార్చి 10 నేషనలిస్ట్ వాయిస్**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం డిగ్రీ కళాశాల చేరుకొని తరగది గదులు , భవనం , లాబ్స్ తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు . లెక్చరర్స్ తో పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు . విద్యార్థులకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు . అక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం అన్నారు .ఈ కార్యక్రమంలో కలశాల లెక్చరర్స్ సిబ్బంది ఉన్నారు.



## వడ్డెరల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

### జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పీట్ల శ్రీధర్

### ప్రగతి నగర్ నుండి బాచుపల్లి పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**కుత్బుల్లాపూర్, మార్చి 10నేషనలిస్ట్ వాయిస్**

కులం పేరుతో వడ్డెరలను దూషించడం అత్యంత హేయమైన చర్య అని, ఇటువంటి కుల అహంకారపూరిత విమర్శలను ఏమాత్రం సహించేది లేదని జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పీట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. ప్రగతి నగర్‌కు చెందిన వడ్డెర కులస్తుడు ఉప్పు జస్వంత్‌ను రాములు నాయక్ అనే వ్యక్తి ఇష్టానుసారంగా బూతులు తిడుతూ, కులం పేరుతో కించపరచడంపై వడ్డెర సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం ప్రగతి నగర్ నుండి వందలాది మంది వడ్డెర కులస్తులు, సంఘం నాయకులు భారీ ర్యాలీగా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లారు. కుల వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళిన అనంతరం, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ సతీష్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా వడ్డెర కులస్తులకు ఎక్కడ అన్యాయం జరిగినా, వారు ఏ మూలన ఇబ్బందుల్లో ఉన్నా జాతీయ వడ్డెర సంఘం ముందుండి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కష్టపడి జీవించే వడ్డెర బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తే సహించే ప్రసక్తే లేదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో బతికే హక్కు ఉందని, ఒకరిని తక్కువ చేసి మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ప్రగతి నగర్ వాసి ఉప్పు జస్వంత్‌ను దూషించిన నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్, పీట్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, జాతీయ వడ్డెర సంఘం యువజన అధ్యక్షులు భరత్, జాతీయ కార్యదర్శి పల్లె కృష్ణ, కుత్బుల్లాపూర్ వడ్డెర సంఘం నాయకులు లింగస్వామి, రాష్ట్ర కార్యదర్శి జెరుపటి రాజు, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బోదాస్ రవి, జాతీయ నాయకులు తన్నీరు వెంకట్రావు, షణ్ముఖ రాజు, దండుగుల స్వామి, స్థానిక వడ్డెర సంఘం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# దివ్యాంగురాలికి పుష్ప అండ

జీవితాంతం నెలకు రూ. 7,500 సాయం ప్రకటన

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో గత నెల 28న జరిగిన బాణసంచా తయారీ కేంద్రం అగ్నిప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘోర ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన మానసిక దివ్యాంగురాలు కడింపల్లి దుర్గ దీనస్థితి సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ హృదయ విదారక గాథపై స్పందించిన టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, ఆమెకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. దుర్గ పోషణ కోసం తన వంతు సహాయంగా జీవితాంతం ప్రతి నెలా రూ. 7,500 ఆమె బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. బన్నీ వాసు పర్యవేక్షణలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా దుర్గ నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులోనూ ఆమెకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న ఒక దివ్యాంగురాలికి అండగా నిలిచి అల్లు అర్జున్ తన గొప్ప మనసును చాటుకోవడంతో అభిమానులు మరియు స్థానికులు ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# గోపీచంద్ మూవీలో రీతూవర్మ

హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు.పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# రామ్‌చరణ్ కోసం రెండు వర్షన్లలో కథ దర్శకుడు సుకుమార్ స్పష్టీకరణ

రామ్‌చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'ఆర్సీ 17'గా ఇది ప్రచారంలో ఉంది. ఇటీవల ఈ సినిమా గురించి సుకుమార్ అసిస్టెంట్, దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్ అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. తాజాగా ఆయన తన కామెంట్స్‌పై క్లారిటీ ఇచ్చారు. రామ్ చరణ్ సినిమా కోసం రెండు కథలు రాస్తున్నట్లు హుస్సేన్ షా చెప్పారు. దీంతో కథ ఇంకా ÷నైల్ కాలేదని, సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం పడుతుందేమోనని మెగా అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా ఆ కామెంట్స్‌పై ఆయన క్లారిటీ ఇచ్చారు. రెండు కథలు కాదని.. ఒకే కథ రెండు వెర్షన్‌లు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. వాటిలో అత్యుత్తమమైన దాన్ని ఎంపిక చేసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఆర్సీ17 చిత్రానికి సంబంధించిన కథ ఇప్పటికే పూర్తిగా లాక్ అయిందని, సినిమా ఆలస్యం అవుతుందన్న వార్తల్లో వాస్తవం లేదని అన్నారు. 'రంగస్థలం' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సుకుమార్ - రామ్‌చరణ్ కాంబినేషన్‌లో రానుండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చరణ్ 'పెద్ది'తో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుంది.



# సుస్మిత బర్త్‌డే... చిరు ఎమోషనల్ పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పుడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టినరోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు. నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656